# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 5**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళవారం ఉండవల్లి లోని ఆయన నివాసంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో పర్యటించాలని చంద్రబాబును ఎమ్మెల్యే కోరారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# నిందితులు అరెస్టు- రిమాండ్.....



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 5**

మండలంలోని పునబాక తూర్పు కండ్రిగ గిరిజన కాలనీకి చెందిన అమాస దుర్గ (27) ఆత్మహత్యకు కారణమైన నిందితులు నీలం వెంకటసుబ్బయ్య, నీలం మస్తానమ్మ, షేక్ అబ్దుల్ బాషాలను మంగళవారం స్థానిక పోలీసులు అరెస్టు చేసి నాయుడుపేట సివిల్ కోర్టుకు హాజరపరిచినారు. మృతురాలు తల్లి అమాస వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరపరచడంతో 15 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. అమాస దుర్గ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన మస్తానమ్మ, అబ్దుల్ భాష, వెంకటసుబ్బయ్యలు కలిసి దాడికి పాల్పడడమే కాకుండా పరుష పదజాలంతో అవమానకరంగా దుర్భాషలాడారు. దాంతో తీవ్ర మనస్థాపానికి గురైన దుర్గా పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. దుర్గ ఆత్మహత్యకు కారకులైన వారిపై బాధితురాలు తల్లి వరలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీని కలిసి జరిగిన ఘటనపై ఫిర్యాదు చేసింది. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి నాయుడుపేట సివిల్ కోర్టులో హాజరు పరిచారు. నిందితులకు 15 రోజులు రిమాండ్ విధించారు. నిందితుల అరెస్టుతో బాధితురాలి కుటుంబ సభ్యులు న్యాయం గెలిచిందని, నిందితులకు కఠిన శిక్ష పడాలని కోరారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగష్టు 5**

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాతవూరులోని శ్రీ లక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మంది నర్సింగ్ మరియు ఫిజియోథెరపీ విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ డాక్టర్ కె మాధవరెడ్డి 47వ సారి రక్తదానం చేశారు. కళాశాల నిర్వాహకులు డాక్టర్ ఆనంద్ కుమార్, డాక్టర్ గోపి కన్నన్ శిబిరాన్ని పర్యవేక్షించారు. ప్రముఖ సివిల్ ఇంజనీర్ రక్తదాతలకు సీతల పానీయాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రమేష్ రెడ్డి, సభ్యులు కొండలరావు, గోపిక్రిష్ణ, రెడ్ క్రాస్ ప్రతినిధులు హరినారప రెడ్డి, ప్రసన్నకుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లికి జాతీయ స్థాయిలో గుర్తింపు

### వెంకయ్య నాయుడు ఆశీస్సులతో ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటు.

### సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి -అక్షర విద్యాలయంలో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు










**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగష్టు 5**

వెంకటాచలం మండలం ఎర్రగుంట సమీపంలోని అక్షర విద్యాలయంలో సీబీఎస్ఈ క్లస్టర్ %జ౹౹% అథ్లెటిక్స్ మీట్ 2025-26 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సోమిరెడ్డి మాట్లాడుతూ.... ఏపీ, తెలంగాణ నుంచి 2700 మంది విద్యార్థులు, 400 మంది కోచ్ లు ఈ పోటీలకు హాజరుకావడం ఆనందదాయకం. గతంలోనూ ఖోఖో, బాస్కెట్ బాల్ పోటీలకు అక్షర విద్యాలయం ఆతిథ్యమిచ్చింది. ఇక్కడ నిర్వహించిన పోటీల్లో రాణించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లోనూ పాలుపంచుకున్నారు. మా పెద్దాయన ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఆయన కుమార్తె దీపా వెంకట్ సారథ్యంలో అక్షర విద్యాలయం, స్వర్ణభారత్ ట్రస్ట్ ఒక బ్రాండ్ గా నిలుస్తున్నాయి. జాతీయ స్థాయి సంస్థలకు సర్వేపల్లి నియోజకవర్గాన్ని చిరునామాగా మార్చిన ఘనత వెంకయ్య నాయుడుదే. ఇప్పుడు మళ్లీ ఎన్.సీ.ఈ.ఆర్.టీని మన ప్రాంతానికి తెచ్చారు..రూ.900 కోట్లతో ఈ సంస్థ ఏర్పాటు కాబోతోంది..మొదటి దశలో రూ.300 కోట్లతో పనులు ప్రారంభం కాబోతున్నాయి. స్వర్ణచతుర్భుజి పథకంలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా నెల్లూరు %--% చెన్నై మధ్య జాతీయ రహదారిని నిర్మింపజేసిన గొప్పతనం కూడా ఆయనదే. ఆ ప్రాజెక్టుకు కూడా మన వెంకటాచలంలోనే శ్రీకారం చుట్టారు. దీపా వెంకట్ సారథ్యంలో నడుస్తున్న అక్షర విద్యాలయంలో చదువుకుంటున్న చిన్నారులు అదృష్టవంతులు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు.మంచి మనసు కలిగిన వెంకయ్య నాయుడు ఆశీస్సులు విద్యార్థులందరికీ ఉంటాయని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను.

# వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు..

### పెంజల్ తుఫాన్ నష్ట పరిహారాన్ని ఇన్ పుట్ సబ్సిడీ ఇప్పించాలి...

### *40 రోజుల పంటపై పడాలి 33 శాతం పంట దెబ్బ తినాలి అనే నిబంధనను తొలగించాలి..*






**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 5**

తిరుపతి జిల్లాలో పెంయిజల్ తుఫాను(2024) కారణంగా వరి పంట, ఉద్యాన పంటలు, ఇసుక మేటలు నేల కోతకి గురి అయ్యి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారం, ఇన్పుట్ సబ్సిడీ అదేవిధంగా తుఫాను వచ్చినప్పుడు వరి పంట కాలం 40 రోజులు పైపడాలి మరియు 33% పంటలు దెబ్బ తినాలి అనేది నిబంధన తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఈ నిబంధనలు తొలగించాలని గత కొంతకాలంగా తిరుపతి జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారులను, జిల్లా కలెక్టర్ గారిని, సూళ్లూరుపేట శాసనసభ సభ్యుల దృష్టికి తీసుకొని వెళ్లడంతో పాటు సోమవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అయినటువంటి కింజరపు అచ్చం నాయుడు గారి దృష్టికి తిరుపతి జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ వారు తీసుకెళ్లడం జరిగింది. మంత్రిగారు స్పందిస్తూ అధికారులతో సమీక్ష జరిపి పరిశీలించి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర కార్యదర్శులు పాదార్తి రాజా రెడ్డి , మహేశ్వర్ రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కోశాధికారి ఆశ కిరణ్ , మరియు తిరుపతి జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికిరణ్ పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలలో శ్రీవాణి, పద్మావతి కళాశాలల విద్యార్థులు ప్రభంజనం



**పలమనేరు, పెన్ పవర్, ఆగష్టు 05**

2024 డిసెంబర్ లో జరిగిన డిగ్రీ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో శ్రీవాణి,పద్మావతి కళాశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కే. క్రిష్ణమూర్తిరెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో బీసీఏ గ్రూపు నందు ఆయేషాతాజ్ 95 శాతం,సానియా 94, ముఫీరా అంజుమ్ 93, అఫ్ర 90,బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ నందు వర్షిత 85,బీకాం కంప్యూటర్స్ నందు హర్షిత 92,సమీనా 92, సుఫియా 92,ముబారక్ 91,రజియా 90, సీమ అంజుమ్ 90,బివిఓసి హార్టికల్చర్ నందు అర్చన 92,భావన 90 శాతం సాధించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఫలితాలలో మొత్తం 82 మందికి డిస్టింక్షన్లు,67 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు. అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థులను,అధ్యాపక బృందమును,విద్యార్థులతల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్ సిపి.శ్రీవాణి అభినందించారు.

# డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ సేవలు...











**తిరుపతి/ పెన్ పవర్/ఆగష్టు 5**

పేద ప్రజలకు చేయూతను అందించాలన్న ఆశయంతో తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి మరో ఉచిత సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి రుయా ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇందుకోసం సిద్ధం చేసిన నూతన అంబులెన్స్ ను తుడా ఛైర్మెన్ పరిశీలించారు. రూయ ఆసుపత్రి లో రోగులకు ఉచితంగా అంబులెన్స్ సేవలను అందిస్తున్నామని ఈ సేవలను ఆసుపత్రికి వచ్చేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో మూడు రోజుల్లో ఉచిత అంబులెన్సు సేవలు అందుబాటులోకి వస్తాయాన్నారు తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

# ఎన్.సి.సి. విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 05**

పట్టణంలోని ఎస్వీసీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్.సి.సి.విద్యార్థులకు బి మరియు సి సర్టిఫికేట్లను మంగళవారం ప్రిన్సిపాల్ వెంకటేసులు చేతుల మీదుగా అందించి క్రమశిక్షణతో దేశసేవ చేయాలని ఉద్భోదించారు.ఎన్.సి.సి కేడేట్లు ఈసంవత్సరం ఫిబ్రవరి మరియు మార్చిలో జరిగిన బి మరియు సి సర్టిఫికేట్ పరీక్షకు నిర్వహించిన ప్రాక్టికల్స్ మరియు వ్రాత పరీక్షలలో 87మంది కేడేట్లు పాల్గొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్షలో పాల్గొన్న 87మంది కేడెట్లు 100శాతం ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన కేడెట్లకు సర్టిఫికేట్లను ప్రిన్సిపాల్ తో బాటు ఎన్.సి.సి.అధికారి బాలాజీ మరియు 35ఆంధ్రా బెటాలియన్ పి.ఐ.స్టాఫ్ వెట్రియాన్ అందజేశారు.100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన అధికారి లెఫ్టినెంట్ బాలాజీని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలా ఉచిత ప్రయాణ పథకం విజయవంతానికి కృషి చేయాలి.

### డిపో మేనేజర్ డి. ఆదినారాయణ



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 5**

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు15వ తేదీ నుండి ప్రారంభిస్తున్న మహిళల ఉచిత ప్రయాణం పథకం విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్క ఆర్టీసీ ఉద్యోగి కృషి చేయాలని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ డి ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆర్టీసీ గ్యారేజ్ నందు ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జులై మాసంలో తమకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించిన ముగ్గురు కండక్టర్లకు నగదు బహుమతులు అందజేశారు. 115 శాతం సాధించిన సిహెచ్ విజయకుమారి, 108 శాతం సాధించిన యం రాజశేఖర్, 105 శాతం సాధించిన కేవీ శేషమ్మలకు డిపోమేనేజర్ నగదు బహుమతులు అందజేశారు. ప్రతీ ఉద్యోగి వీరిని ఆదర్శంగా తీసుకుని సంస్థ ఆదాయం పెంపుదలకు కృషి చేయాలని, ఇద్దరు మహిళా కండక్టర్లు విజయకుమారి, శేషమ్మ , కాన్సర్ చికిత్స చేయించుకుంటూనే తన లక్ష్యాన్ని సాధించిన రాజశేఖర్ లు ఆదర్శప్రాయులని అయన వివరించారు. అదేవిధంగా డ్రైవర్లు ఇందనపొదుపుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమం విజయవంతానికి అంకితభావంతో పనిచేయాలని అన్నారు. మెకానిక్ సోదరులు మహిళా ప్రయాణికుల రద్దీని తట్టుకునే విధంగా బస్సులను సిద్ధం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) యం కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) యస్కె ఖాజా మొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, సిస్టం సూపెర్వైసర్ టి శివశంకర ప్రసాద్, మెకానికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులకు పోషకాహారం అందించే బాధ్యత ఆరోగ్య సిబ్బందిదే!

### ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల

**పలమనేరు, పెన్ పవర్, ఆగస్టు 05,**

గర్భవతులకు,బాలింతలకు పోషకాహారం అందేలా చూడాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబెర్ గంజిమాల ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను, ఎఫ్.సి.గోడౌన్ అలాగే గంగవరం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసిన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి,ఇక్కడి ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని గర్భవతులు, బాలింతలకు ప్రతి నెల తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల నుండీ పోషకాహారంతో బాటు వాటిని సరైన పద్దతిలో ఆహారంగా తీసుకొనేలా చూడాలిసిన బాధ్యత ఏ.ఎన్.ఎమ్ మరియు ఆశ లదే నన్నారు. ఎక్కడా పోషకాహార లోపంతో మాతాశిశు మరణనాలు జరిగినా సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని,కావున జాగ్రత్తగా ఉండాలని ఆమె ఆరోగ్యసిబ్బందిని ఆదేశించారు.ఇందులో వైద్యులు శ్రీనివాసులు, లహరి, హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల రక్షణ,సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలి

## బాల్య వివాహాలను అరికట్టాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు ఎస్పీ మణికంఠ ఛందోల్

**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 05**

జిల్లాలో మిషన్ వాత్సల్యలో భాగంగా 18 సంవత్సరాల లోపు పిల్లల రక్షణ సంక్షేమం ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో మిషన్ వాత్సల్య పథకం కింద జిల్లా స్థాయి పిల్లల సంరక్షణ,సంక్షేమ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి మణికంఠ చందోలు,ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి,జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, డిఈఓ బి.వరలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అనాథ పిల్లలు,చైల్డ్ లేబర్, భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలన్నారు. ఆగస్టు నుండి ప్రతి నెల పిల్లల అపహరణ, అత్యాచారాలు, వేదింపులకు సంబంధించి వివరాలను అందించాలన్నారు. జిల్లాలో 8 నుండి 10 శాతం చైల్డ్ ప్రెగ్నెన్సీ కేసులు నమోదవు తున్నాయని,అబార్షన్ లు జరుగుతున్నాయని తెలిపారు.బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో ఎంఎస్కేల ద్వారా అవగాహన చర్యలు చేపట్టాలని, బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ హాస్టళ్లను అధికారులు స్వయంగా తనిఖీ చేసి పిల్లల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులు వారి ఇంటి వద్ద,పాఠశాలలో, హాస్టళ్లలో ఎదుర్కొంటున్న సమస్యలను చాకచక్యంగా అడిగి తెలుసుకోవాలన్నారు. పోలీస్,రెవెన్యూ, ప్రైవేట్ సంక్షేమ సంస్థల ద్వారా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా సమస్య జరిగిన ప్రదేశాలను గుర్తించి వారి






కుటుంబాల దగ్గరకు వెళ్ళి కౌన్సెలింగ్ ఇవ్వడం,అత్యవసర మైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర వైద్యం, ఆవాసం వంటి ఖర్చులను ప్రభుత్వం నుండి భరించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. పోక్సో, అత్యాచార బాధితుల కుటుంబాలలో ధైర్యం నింపడం నైతిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు.తలిదండ్రులు కొంత మంది చదవలేదని,మానసిక సమస్యలు ఉన్నాయని, బంధుత్వం అని ఇతర కారణాల కారణంగా మైనర్ లకు వివాహం చేస్తున్నారన్నారు. జిల్లాలో సమస్యాత్మక 180 ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, కమిటీ సభ్యుల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. 80కి పైగా ప్రభుత్వ బాలికల, మహిళల సంక్షేమ హాస్టల్లు ఉన్నాయని, వీటిని బయట వైపు నుండి సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, వీటితో పాటు ప్రైవేట్ హాస్టళ్లను కూడా పర్యవేక్షిస్తున్నామన్నారు.పోక్సో మరియు అత్యాచార కేసులకు సంబంధించి కమిటీ సభ్యులు సమస్య ప్రదేశాలకు వెళ్లి అసలైన బాధితుల వివరాలను నిర్ధారించడంలో సహకరించాలన్నారు. మిషన్ ట్రేస్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 18 సం.ల లోపు పిల్లలను గుర్తించి వారిని పరీక్షించి,స్టేట్మెంట్ రికార్డుచేసి చట్టప్రకారం న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

# మత్స్య సహకార సంఘాల జీవనోపాధి సవాళ్లపై తిరుపతి ఎంపీ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్రం వివరణ.

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 5**




ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాలు ఎదుర్కొంటున్న జీవనోపాధి సవాళ్లపై తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. తీర ప్రాంతంతో సంబంధం లేని ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకుంటుంది, సహకార సంఘాల నిర్వహణలో అవకతవకలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏంటి అని వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య శాఖా సహాయ మంత్రి జార్జ్ కురియన్ సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద దేశవ్యాప్తంగా సహకార సంఘాల ఏర్పాటుకు కేంద్రం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటికే 2 వేల సహకార సంఘాలను "ఫిష్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్" గా అభివృద్ధి చేయడానికి, కొత్తగా 195 ఎఫ్.ఎఫ్.పి.ఓలు ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అలాగే, 2024-25 నుండి 2033-34 మధ్య రెండు దశల్లో 12 వేల కొత్త మత్స్యకారుల సహకార సంఘాలు ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన కింద 5500 ప్రాథమిక సహకార సంఘాలకు శిక్షణ, మెంటరింగ్, ఆర్థిక సహకారం అందించబడుతుందని చెప్పారు. అయితే, సహకార సంఘాల నిర్వహణలో అవకతవకలు, జోక్యాలు, మార్గదర్శకాల ఉల్లంఘన జరిగినట్లు కేంద్రానికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ సంఘాలు సంబంధిత రాష్ట్రాల సహకార సంఘాల చట్టాల ప్రకారం పనిచేస్తుండటంతో, వాటికి సంబంధించి సమస్యలు వచ్చినపుడు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. మత్స్యకారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్రం రాష్ట్రాలతో సమన్వయం, నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం, మరియు జాతీయ సహకార డేటాబేస్ ద్వారా సహకారం అందిస్తున్నదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఎంపి గురుమూర్తి మాట్లాడుతూ తీర ప్రాంతేతర మత్స్యకారుల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. ప్రాథమిక మత్స్యకారుల సహకార సంఘాలపై పాలకుల జోక్యాలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పథకాల అమలు పర్యవేక్షణ కోసం కేంద్ర స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ కమిటీ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్రాలు నివేదించిన ఫిర్యాదులపై కేంద్రం నేరుగా సమీక్షించగల సామర్థ్యం కలిగిన పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయాలనీ కోరారు.

# పూరిల్లు దగ్ధం గూడు కోల్పోయిన గిరిజనులు





**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 5**

పెళ్లకూరు మండలంలోని కానూరు రాజుపాలెం గిరిజన కాలనీ నందు గత నాలుగు రోజుల క్రితం పసుపు నాటి. శివయ్య, వెంకటమ్మ దంపతులకు చెందిన పూరీలు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్ళగా వీరిద్దరూ ఇద్దరు చిన్నపిల్లలతో ఒక పూరి గుడిసె నిర్మించుకుని కూలి పనులకు వెళ్లి జీవనం సాగించేవారు, వంట చేసుకునే క్రమంలో ప్రమాదవశాత్తు పూరి గుడిసెకు నిప్పంటుకొని ఇంటిలో ఉన్న బట్టలు, సామాగ్రి మిగిలిన అన్ని వస్తువులు మంటలో కాలిపోయాయని వారు తెలియజేశారు, ఇంటికి మంటలు రావడంతో చుట్టుపక్కల వారు చూసి మంటను అదుపు చేశారు, సమాచారం ఎవరికీ ఇవ్వాలో తెలియక స్థానికులు ఇచ్చిన సలహాతో సోమవారం కలెక్టర్ ఆఫీసు నందు గ్రీవెన్స్ లో తమ గోడు విన్నవించుకున్నారు, సంబంధిత అధికారులు సొరవ తీసుకుని వీరికి న్యాయం చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ప్రవచనాల కు అనుమతి లేదా పరమేశా!!

## అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి - పెన్ పవర్, ఆగస్టు 5**



పుణ్యక్షేత్రమైన దక్షిణ కైలాస క్షేత్రంలో నిత్యం ఆధ్యాత్మిక ప్రవచనాలతో ధార్మిక ప్రసంగాలతో ముక్తి మార్గాన్ని సూచించాల్సిన చోట ఆధ్యాత్మిక ప్రవచనాలకు శ్రీకాళహస్తి దేవస్థానం అనుమతులు ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమని;;దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అన్నారు. నిత్యం భక్త జనాన్ని ఆధ్యాత్మిక చింతనలో మోక్ష మార్గం పొందే విధంగా భగవద్గీత, రామాయణం, భాగవతం, శివపురాణం వంటి;;ఇతిహాసాలు శ్రావణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకొచ్చేందుకు శుక బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి ఆధ్యాత్మిక ప్రవచనాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం సుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో చాతుర్మాస వ్రత;;ప్రవచనాలకు స్థానిక ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో అనుమతులు ఇవ్వకపోవడం సరికాదన్నారు. గతంలో వరదరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో గీతా మహా యజ్ఞం, ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగేవని దేవస్థానం ఆధ్వర్యంలోనే నిర్వహించే వారిని గుర్తు చేశారు. వరదరాజుల స్వామి ఆలయ నిర్మాణం దృష్ట్యా గతంలో తాము దేవస్థానం చైర్మన్గా ప్రవచనాలకు ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో అనుమతించి ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులు వినే విధంగా చేశామన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలోనే ప్రవచనాలకు అవసరమైన సదుపాయాలు కల్పించామని, ప్రసాదాల వితరణ కూడా చేసినట్లు గుర్తు చేశారు. సమాజాన్ని ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించాల్సిన గురుత్రా బాధ్యత దేవస్థానాలు పై ఉందనేది శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు గుర్తించాలన్నారు. హిందూ ధార్మిక ప్రచారాన్ని విస్తృతం చేస్తూ ఆధ్యాత్మిక ప్రవచనాలకు ఎల్లవేళలా ప్రోత్సహించేలా చేయాల్సిన శ్రీకాళహస్తి దేవస్థానమే అనుమతులు లేదు అనడం అర్ధరహితమన్నారు. శ్రీ కాళహస్తి ఆలయ ఈవో బాపిరెడ్డి కి కింద స్థాయి అధికారులు ఎలాంటి సమాచారమిచ్చారో సరిచూసుకొని గతంలో తమ ట్రస్ట్ బోర్డు దేవస్థానం ఆధ్వర్యంలోనే ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగేలా సహకారం అందించాలన్న చేసిన తీర్మానాన్ని గుర్తించి, ప్రవచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పుణ్యభూమి, శ్రీకాళ హస్తిలో ఆధ్యాత్మిక చింతనతో దైవ మార్గంలో సాగేలా జ్ఞాన చైతన్యాన్ని కలిగించే బాధ్యత దేవస్థానం పై ఉందని గుర్తించి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసే వారిని ప్రోత్సహించి తగు సౌకర్యాలు కల్పన చేయాలన్నారు.

# కొత్తసత్రంలో తల్లిపాల వారోత్సవాలు




**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 5**

కావలి రూరల్ మండల పరిధిలోని తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం గ్రామంలో 1, 2, అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు చిన్న పిల్లల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు, ముర్రు పాలు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని, తల్లికి రొమ్ము క్యాన్సర్ నుండి కాపాడుతుందని తల్లులు బిడ్డకు సౌకర్యవంతంగా పాలు పట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బస్ స్టేషన్ లోనూ రైల్వే స్టేషన్లలో ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు మిస్సమ్మ, తిరుపతమ్మ, ఇందిరా, రత్న కుమారి పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టిన కమిషనర్.

**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 5**

కావలి పట్టణంలో దోమల నివారణకు కావలి పురపాలక సంఘం పారిశుద్ధ్య విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వార్డు నెం. 2, 13, 33, 18లలో ఫాగింగ్, వార్డు నెం. 2, 17, 32లలో స్ప్రేయింగ్ నిర్వహించినట్లు కమిషనర్ జి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇకపై ప్రతిరోజూ ఫాగింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.



# ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16 వరకు శ్రీకాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు –జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు,కాణిపాకం,పెన్ పవర్,ఆగస్టు 05**

ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16 వరకు 21 రోజులు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కాణిపాకం ఆలయ ఈఓ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పూతలపట్టు ఎం ఎల్ ఏ కె. మురళి మోహన్, జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, ఈ ఓ పెంచల కిషోర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 27 నుండి సెప్టెంబరు 16 వరకు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి ఆలయ ఈఓ అధ్యక్షతన సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం చేయడం జరిగిందని, ఈ కమిటీ ద్వారా ప్రాథమిక కార్యాచరణ ప్రణాళికరూపొందించాలన్నారు.ఆలయ ఈవో, విద్యుత్ అధికారులు, ఫైర్ ఆఫీస్ అధికారులు సమగ్రంగాఆలయం వెలుపల,ఆలయం లోపల విద్యుత్ సౌకర్యం ఎలా ఉన్నది, ఎక్కడెక్కడ లోటుపాట్లు ఉన్నాయో పరిశీలించాలన్నారు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు నుండి,కాణిపాకం వచ్చే రోడ్లకు ఇరువైపులా ముళ్ళ చెట్లు,పొదలను చదును చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చిత్తూరు ఆర్డిఓ ఆధ్వర్యంలో ప్రోటోకాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రోటోకాల్ నందు ఎమ్మార్వోలను, డిప్యూటీ ఎమ్మార్వోలను విధులు నిర్వహించడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయుచున్నామని తెలిపారు చిత్తూరు ఆర్డీవో పర్యవేక్షణలో పై కార్యక్రమాలునిర్వహించాలని ఆదేశించారు. ఉత్సవాల నందు ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉత్సవాలు సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అంబులెన్సులు, నైపుణ్యం కలిగిన డాక్టర్లను నియమించాలని డి.ఎమ్.హెచ్.ఓ ఆదేశించారు.డిపిఓ ఆధ్వర్యంలో కాణిపాక ఆలయ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని డిపిఓను ఆదేశించారు.కాణిపాక నగరంలో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని,భక్తులకుసురక్షితమైన త్రాగునీరు అందజేయాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ ఉభయదారులతో మంచి సంబంధాలు



కలిగి ఉండాలని అధికారులు ఆదేశించారు.వినాయక చవితి 27వ తేదీన, రథోత్సవం సెప్టెంబర్ నెల మూడో తేదీన, సెప్టెంబర్ 13వ తేదీన పుష్ప పల్లకి, సెప్టెంబర్ 16వ తేదీన తెప్పోత్సవము కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఎలాంటి లోటుపాట్లు జరగకుండా జాగ్రత్తగా మీకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు అధిక సంఖ్యలో నడపాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల సమయం నందు శాంతి భద్రతలు పరిరక్షించుటకు ప్రత్యేక డిఎస్పి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, హోంగార్డు ఏర్పాటుచేయడంజరుగుతుందని తెలిపారు దేవాలయం ప్రాంగణము, సూపద మండపం,కోనేరు, పార్కింగ్ బస్టాండు , కళ్యాణ్ కట్ట,పటిష్టమైన భద్రత చర్యలు చేపడుతున్నామని ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంతర సంఘటనలు జరగకుండా, దేవస్థానం ఆధ్వర్యంలో సీసీటీవీలో ద్వారా నిరంతర పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24-7 కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎక్కడెక్కడ ఏ స్థలాల్లో ఉన్నాయని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఫ్లెక్సీలు, బార్ కిడ్స్ పటిష్టంగా ఉండాలని తెలిపారు, మా ఆధ్వర్యంలో రెండు డోన్లు కెమెరాలు పనిచేస్తాయని, అలాగే ఆలయం ఆధ్వర్యంలో రెండు డ్రోన్ కెమెరాలు ఉండాలని తెలిపారు. భక్తాదుల ను అప్రమత్తంగా ఉండుటకు మైకు ద్వారా హెచ్చరికలు జారీ చేయుటకు ప్రత్యేక సౌకర్యాలు ఆలయం అధికారులు కల్పించాలని తెలిపారు. బ్రహ్మోత్సవములు సందర్భంగా దేవస్థాన పరిసర ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మద్యపానం నిషేధించుట, మద్యం అమ్మకాలు నిషేధించుట, రాత్రి 8 గంటల పైబడి ఏ ఒక్క మధ్య దుకాణాన్ని తెరవకుండా కలెక్టర్ దృష్టికి తీసుకుని పోయి మద్యం నియంత్రణను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదంలో జరగకుండా మంచి కండిషన్లో ఉన్న ఫైర్ ఇంజన్ ను సిద్ధం ఉంచుకోవాలనితెలిపారు. అనంతరం పత్రికా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 27 నుండి 21 రోజులు అంగరంగ వైభవంగా, నభూతో నభవిష్యతి అన్న రీతిలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తుల సౌకర్యార్థం సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. క్యూ లైన్ ను సమర్థవంతంగా నిర్వహించి ఉభయదారులు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా యాత్రకు వచ్చిన భక్తులకు సంతృప్తికర అనుభూతిని అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయ సిబ్బందితో పాటు 20 ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గతంలో బ్రహ్మోత్సవ నిర్వహణలో అనుభవాలను నెమరు వేసుకుని సమస్యలను అధిగమించి సమర్థవంతమైన ఏర్పాట్లు పూర్తి చేయడానికి చర్యలు చేపడతామన్నారు. లక్షలాది భక్తులు నిర్భయంగా,నిశ్చింతగా కాణిపాకబ్రహ్మోత్సవాలకు వచ్చి వరసిద్ధి వినాయకుని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. కాణిపాక ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ఉత్సవ ఉభయ దారుడు బుజ్జి నాయుడు,ఆర్డీవో శ్రీనివాసులు,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో నాలుగు రోజులు చిన్నపాటి మార్పులు



**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 05,**

రైతులకు అందించే విద్యుత్ సరఫరా వేళల్లో నాలుగు రోజులు చిన్నపాటి మార్పులు ఉన్నాయని పలమనేరు ఏడీ జీవన్ కుమార్ సోమవారం తెలిపారు. 220 కెవిఏ పలమనేరు మరియు వి.కోట పరిధిలో గల విద్యుత్ లైన్లో మరమ్మతుల కారణంగా పలమనేరు, గంగవరం,బైరెడ్డిపల్లి మరియు వి.కోట మండలాల పరిధిలో గల 33కెవి సబ్ స్టేషన్లో ఈనెల 6వ తేదీ నుండీ 10వతేదీ వరకూ ఉదయం మరియు సాయంత్రం వేళల్లో వ్యవసాయ సర్వీసులకు విద్యుత్తు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు మరియు ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## కావలిలో 32 అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు...

**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 5**



కావలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 4 అంగన్‌వాడీ కార్యకర్తలు, 28 అంగన్‌వాడీ హెల్పర్లు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ సౌజన్య తెలిపారు. ఆగస్టు 5 నుండి ఆగస్టు 26 సాయంత్రం లోపల అరత గల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి పదవ తరగతి పాస్ అయి ఉండాలి. జూలై 1, 2025 నాటికి 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ నివాసాల్లోని పోస్టులకు ప్రత్యేక నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ముసునూరు లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## నిత్యానప్రసాదానికి విరాళం

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ప్రతినిధి, ఆగస్టు 5 :**

శ్రీకాళహస్తీ శ్వరాలయంలో సోమవారం హైదరాబాదుకు చెందిన లక్ష్మీ ప్రసన్న వారి కుటుంబసభ్యులతో వాయులింగేశ్వ రుని దర్శించుకొని నిత్యాన్న ప్రసాదంలో భోజనం చేసారు. లక్ష్మీప్రసన్న పాసం దంపతులు రూ.50.116లు వారి కుమార్తె కుమారి నిత్యతన్వి పాసం పేరుపై రూ.50, 116లు విరాళం అందించారు. ఈ విరాళాన్ని ఆలయ ఇఓ బాపి రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఓ మోహన్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి విఫలం





**శ్రీకాళహస్తి పెన్ పవర్ ప్రతినిధి , ఆగస్టు 5 :**

గత ప్రభుత్వానికి కన్నా మించిన పాలనను రాష్ట్ర ప్రజలకు అందిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు విమర్శించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాలల విలీన ప్రక్రియపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా విముక్తి లేదన్నారు. జిల్లావ్యాప్తంగా 44 పాఠశాలలకు విలీనం నుంచి విముక్తి కల్పిస్తామంటూ కలెక్టర్ చెప్తున్నా ఆచరణ మరో విధంగా ఉందని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా ప్రజలపై విద్యుత్ భారాలు మోపనంటూనే రూ.12.77 వేల కోట్ల వడ్డనకు దిగిందంటూ కూటమి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా ఈ నెల 11వ తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు వామపక్షాలు పిలుపునిచ్చాయని వివరించారు. విద్యుత్ కార్యాల వద్ద జరిగే నిరసనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తిరుపతి శెట్టిపల్లి భూ సమస్యను క్యాబినెట్లో చర్చించి తుడాకు అప్పగించాలని డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోర్టబులిటీ పేరిట 65 వేల రేషన్ కార్డులకు చౌక బియ్యం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల వ్యవస్థ పైన కూటమికున్న సవతి ప్రేమే ఇందుకు కారణమన్నారు. జిల్లావ్యాప్తంగా ముగ్గురంటే ముగ్గురే సివిల్ సప్లై డీటీలు ఉన్నారంటే ఆ వ్యవస్థ పైన చంద్రబాబు ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని దుయ్యబట్టారు. జిల్లాలోని మామిడి రైతులకు కిలో రూ. 8 చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళలో మౌలిక వసతులను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. టూరిజం కారిడార్ పేరిట కోస్తా తీర ప్రాంతాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టకుండా కాపాడాలని కోరారు. టూరిజం అభివృద్ధిని ఆ శాఖే చేపట్టాలని సూచించారు. కోస్తా ప్రాంతాలను కార్పొరేట్లకు అప్పజెబితే మత్స్యకారుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారవుతుందనీ, ప్రభుత్వం భూసేకరణ కార్యక్రమాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు రాబట్టండి

### ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారి శంకరయ్య గారి ఆదేశాలు...





**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 5**

పెళ్లకూరు మండల పరిధిలో ప్రాథమిక పాఠశాల లలో విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎం శంకరయ్య గారు తెలియజేశారు. విద్యార్థులు వినడం చదవడం రాయడం, నిజజీవితంలో వాటిని వియోగించుకోవడం తదితర సామర్థ్యాల పైన, అలాగే మెరుగైన నైపుణ్యాల పైన ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచన చేయడం జరిగింది. త్వరలో జరుగునున్న పరీక్షల లోపల సిలబస్ కంప్లీట్ చేయాలని, అలాగే వాటి ఫలితాలను స్టూడెంట్స్ అసెస్మెంట్ బుక్లెట్ నందు నమోదు చేయాలని తెలిపారు. బియ్యం భూషణ్ - ఎం డి ఎం అమలు తీరును పరిశీలించడానికి గౌ!రాష్ట్ర పరిశీలకులు, శ్రీ దేవీ గారు విచ్చేసిన సందర్భంగా పాఠశాల పరిసరాలు , అలాగే వంట సరుకుల భద్రపరచు గదిని, వంట చేయు గదిని, వంట చేయు పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకొని, వంట చేయువారు పరిశుభ్రంగా ఉండేలా, వంట శుచి, శుభ్రత ఉండేలా, మెనూ పాటించేలా ఉండాలని , ప్రధాన ఉపాధ్యాయులకు, మరియు ఉపాధ్యాయులకు తెలియజేశారు ,అదేవిధంగా %ఐష్ట్రుచ% విద్యా కానుక కిట్లు , పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అందరికీ అందజేసి ఉన్నందున వాటిని సక్రమంగా భద్రపరుచుకోవాలని అందరూ విద్యార్థులు యూనిఫామ్ తో రావాలని తెలియజేశారు. అదేవిధంగా డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ ని గుర్తించి వారిని పాఠశాలలో చేర్చుకునే విధంగా ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుల సహకారంతో కార్యాచరణ చేపట్టాలని తెలిపారు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మంచి పనితీరును కనబరిచి విద్యాభివృద్ధికి, అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దాని ఆధారంగానే పాఠశాలకి స్టార్ గ్రేడ్స్ ని ఇస్తారని తెలిపారు.

## మొదటి సెమిస్టర్ ఫలితాల్లో మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం




**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 05**

2025 ఆగస్టు 5న విడుదల చేసిన ఎస్వీ యూనివర్సిటీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలలో మదర్ థెరిసా కళాశాల విధ్యార్థులు బీసీఏ నందు ఆఫీఫా అంజుమ్ 9.55, సత్య 9.50, సుహితశ్రీ 9.45,పూర్ణిమ 9.40,రమ్యశ్రీ 9.30,గీష్మ 9.30,జయకృష్ణ 9.25,దీపికా 9.25, పల్లవి 9.15,చందన 9.15,బీబీఏ నందుసారాఫాతిమా 9.55, అయేషా బాను 9.00, బీకాం నందు జాహ్నవి 9.35,పావని 9.10, సుస్మిత 9.05, సురేఖ 9.05,ప్రదీప 9.00, బిఎస్సి నందు శ్రీవల్లిక 8.35,గౌతమి 8.30 జి.ఎస్.జి.పి.ఎసాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు.అన్ని గ్రూపుల్లో మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ నందు 253

డిస్టింక్షన్లు 165 ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనారని కళాశాల ప్రిన్సిపాల్ యస్.మధుసూధనరావు తెలిపారు.ఈ విజయానికి కారకులైన విధ్యార్ధినీ విధ్యార్థులను మరియు ఆధ్యాపకు లను కరెస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు, చైర్మన్ సునీల్ మరియు అడ్వైజర్ డాక్టర్ రాజేంద్ర రెడ్డి అభినందించారు.

## కళాశాల విద్యార్థులకు ప్రీమెరిటల్ కౌన్సెలింగ్




**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 05**

పట్టణంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రీమెరిటల్ కౌన్సెలింగ్ నిర్వహించారు.మహిళా స్త్రీశిశు సంక్షేమశాఖ పీడీ వెంకటేశ్వరి ఆదేశాల మేరకు వర్ర చెన్నారెడ్డి డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రీమెరిటల్ కౌన్సిలింగ్ పైన మరియు ఓఎస్సి సర్వీసెస్, చట్టాలు మరియు హెల్ప్ లైన్ నంబర్స్ మీద వన్ స్టాప్ అడ్మినిస్ట్రేటర్ చందూరాణి ఎస్.ఐ. స్వర్ణతేజ మరియు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు కోఆర్డినేటర్ ఆఫ్ విమెన్ సెల్ శశికళా మరియు జి.ఎమ్.ఎస్.కె.లు పాల్గొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని,సమాజంలో చిన్న వయసులోనే అమ్మాయిలు అబ్బాయిలు వివాహాలు చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారని,ఈ సమస్యలు నివారణ కోసమే ప్రీమారిటల్ కౌన్సిలింగ్ సెంటర్ని చిత్తూరులోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు గల వన్ స్టాప్ సెంటర్ నందు ఓపెన్ చేసారని అధికారులు చెప్పారు.కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## నిరుద్యోగుల ఉపాధి అవకాశాలకై దరఖాస్తు చేసుకోండి

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 05,**



రాష్ట్రం లోని నిరుద్యోగ యువతి యువకుల శిక్షణ మరియు ఉద్యోగ ఉపాధి కల్పనా నిమిత్తము నియోజక వర్గములోని స్కిల్ హబ్ లను స్థాపించిందని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేసులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణములో స్కిల్ హబ్ ను స్థాపించి ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు, 10వ తరగతి ఉతీర్ణత మాత్రమే అరతతో ఈ కోర్సును స్థానిక నిరుద్యోగ యువతి యువకులకు ఉచితముగా అందించ బడుతుందని అన్నారు.

రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ ఈనెల 15కాగా కార్యక్రమము ద్వారా శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మరియు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సర్టిఫికేట్ ఇప్పించబడునని,కావున పలమనేరు నియోజకవర్గములోని యువతి యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తద్వారా ఉపాధి పొందాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కొరకు సిసింద్రీ 8465830771 నంబరును సంప్రదించాలని, కళాశాలలోని స్కిల్ హబ్ నందు విచ్చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డు,మార్క్స్ లిస్ట్ జెరాక్స్ లు అలాగే పాస్పోర్ట్ సైజ్ ఫోటోను తీసుకు రావలెనని ఆయన అన్నారు.

## వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పై అవగాహన ర్యాలీ




**కావలి: పెన్ పవర్–( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 5**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం లో భాగంగా మంగళవారం కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆంజనేయ స్వామి విగ్రహం వరకు వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పై ప్రచారం చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పల జాలా రావు, ఎం ఎల్ హెచ్ పి సౌజన్య , మరియు స్కూల్ టీచర్లు సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.


## వినాయక నిమజ్జన మహోత్సవ కమిటీ, వివిధ శాఖల అధికారుల తో సమావేశం.



**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 5**

తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన ఈ రోజు జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ,నగరపాలక సంస్థ కమిషనర్,స్థానిక ఎమ్మెల్యే,వినాయక నిమజ్జన మహోత్సవ కమిటీ వివిధ శాఖల అధికారుల సమావేశంలో వినాయక చవితి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నవీన్ కుమార్ రెడ్డి . మాట్లాడుతూ.వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని టీటీడీ ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రాల వద్ద భక్తుల తోపులాటలో ప్రాణ నష్టం జరగడం బాధాకరమని,ఆ సంఘటనలో కేవలం ఉన్నతాధికారులనే బాధ్యులను చేస్తూ నివేదిక ఇవ్వడం శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.వినాయక చవితి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు నగరంలో జరగకుండా ఉండాలంటే కేవలం ఉన్నతాధికారులే కాకుండా కిందిస్థాయి అధికారులు అందరూ సమిష్టిగా సమన్వయంతో బాధ్యత తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. వినాయక నిమర్జన కమిటీ కన్వీనర్ తో సహా అన్ని శాఖల అధికారుల మొబైల్ నంబర్స్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ నగరంలో,వినాయక సాగర్ వద్ద ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రతి ప్రభుత్వ శాఖ, ఉత్సవ కమిటీ సమిష్టిగా వినాయక చవితి పండుగను విజయవంతం చేయాలన్నారు.


## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 05**


చీరాల మండలం బుర్లవారి పాలెం గ్రామం నందు మంగళవారం కోటి రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. గత వైసిపి హయాంలో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివలీల గ్రామస్తులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే









**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 05**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మండలం సాల్మన్ సెంటర్ నందు నిర్వహించిన "సుపరిపాలనలో–తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తొలుత గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు జప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జవాట్సప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామని అన్నారు. శ్రీనిధి ద్వారా నాలుగు గ్రూపులకు 19 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు నూతనంగా 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఆగస్టు 7 తారీఖు నుండి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామని మగ్గాలకు 200 యూనిట్లు మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని అన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ఏమైనా ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ గత వైసిపి పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్ , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం , వడగ రాజా, సిద్ధి బుచ్చేశ్వరరావు, గొడుగుల గంగరాజు, ఎంపీడీవో , ఏపిఎం మధు, అధికారులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆర్ఎంపి పిఎంపి సంఘాల సమైక్య వర్ధిల్లాలి- కొండిశెట్టి సురేష్ బాబు.



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 05**

మంగళగిరి 5/08/25 ఏపీ ఏం స్ ఏం ఇ చైర్మెన్ తమ్మారెడ్డి శివ శంకర్ ను తమ కార్య లయం నందు కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు జాతీయ ఆర్ఎంపి పిఎంపి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు ఎన్నికల సమయంలో జన వాణి మచిలీపట్నం కార్య క్రమం లో ఉప ముఖ్యమంత్రి సీఎం పవన్ కళ్యాణ్ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటి కి సంవత్సరం కాలం గడిచినప్పటికీ గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం కాలేదని నాటి నుండి నేటి వరకు కనీసం అపాయింట్మెంట్ కూడా దొరకడం లేదని గ్రామీణ విద్య సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగిందని ఆయన నమ్మి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు అందరూ సహాయ శాఖల అందించాలని కోటమ్మ ప్రభుత్వం గెలవడానికి ముఖ్య కారకులుగా గ్రామీణ వైద్యులు నిలిచారని సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయవలసిందిగా కోరుతూ గతంలో ఉన్న జీ వో 429 .465 ను ఆధారంగా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం చేయవలసిందిగా తెలియ చేశారు ఉప ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరుతూ అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని నేటికీ అపాయింట్మెంట్ దొరకలేదని రాబోయే గ్రామస్థాయి ఎన్నికల్లో మరల గ్రామీణ వైద్యుల సహాయ సహకారాలు అవసరం ఉంటుందని గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాన్ని కూటమి ప్రభుత్వం చేయవద్దని విన్న వించడం జరిగింది అజయ్ ఠాగూర్ జన సేన రాష్ట్ర నాయకులకు గ్రామీణ వైద్యుల సమస్యలు వివరించడం జరిగింది అజయ్ ఠాగూర్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు విఆర్ ఆంజనేయులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి గెలుపుకు కృషి చేశారని కొనియాడారు జాతీయ ఆర్ఎంపి పి.ఎం.పి సంఘాల అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు వారాహి యాత్ర సమయంలో మీడియా విభాగం లో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అజయ్ ఠాగూర్ హామీ ఇవ్వడం జరిగింది.

## కోవిడ్లో తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు మిషన్ వాత్సల్య కింద 21 మందికి సహకారం

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు,పెన్ పవర్,ఆగస్టు 05**

కోవిడ్ మహమ్మారి బారినపడి తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు భరోసా కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తున్నాయని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం లో మిషన్ వాత్సల్యలో భాగంగా బాధితులు వారి సంరక్షకులతో జిల్లా కలెక్టర్,ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరితో కలసి సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులు ఇరువురినీ కోల్పోయిన 21 మంది పిల్లలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని, వీరికి ఒక్కొకరికీ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి రూ.20 లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. మిషన్ వాత్సల్య ద్వారా బాధిత పిల్లల ఆరోగ్యం, విద్య,తదితర అంశాల పై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన లోటు తీర్చలేనిదని,కష్టాలను అధిగమించి ముందుకు వెళితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. బాధితుల సంరక్షకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలన్నా ప్రభుత్వానికి నివేదించి సహకారం అందిస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఐసిడిఎస్ అధికారులను,జిల్లా కలెక్టర్ ను కలవవచ్చన్నారు. బాధితుల సాధికారతకు ప్రభుత్వం తోడుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నగదు జమ చేసిన పోస్ట్ ఆఫీసు పాస్ బుక్ లను బాధితులకు అందజేశారు.ప్రభుత్వం అందించిన సహకారంతో బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని తెలిపారు.

# స్కూల్ కని చెప్పి వెళ్ళకుండా కనిపించని విద్యార్థులు

## తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**వేటపాలెం, పెన్ పవర్ ,ఆగస్టు 05**




స్కూల్ కానీ చెప్పి వెళ్లకుండా తిరుగుతున్న ఇద్దరు విద్యార్థులను మంగళవారం పోలీసులు గుర్తించారు సాయంత్రం ఐదు గంటలకు తప్పిపోయిన ఇద్దరూ బాలురను గుర్తించి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు ఈ సంఘటన పూర్వపరాలు వేటపాలెం ఎస్సై పి జనార్ధన్ కథనం ప్రకారం...ఉదయం పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్ నందు 9 వ తరగతి చదువుతున్న గుత్తి పరిపూర్ణ, గడ్డం మహేష్ అను విద్యార్థులు




స్కూల్ అని చెప్పి వెళ్ళకుండా కనపడకుండా వెళ్లిపోయారు. తల్లిదండ్రులు ఎంత వెతికినప్పటికీ దొరకలేదు. వేటపాలెం పోలీస్ స్టేషన్ కు సాయంత్రం ఐదు గంటలకు ఎస్ఐ పి జనార్ధన్ దృష్టికి తల్లిదండ్రులు తీసుకువెళ్లారు వెంటనే స్పందించి స్టేషన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సహాయంతో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు లో ఇద్దరు విద్యార్థులు తిరుగుతున్న ప్రదేశాన్ని గుర్తించి, 30 నిమిషాల వ్యవధి లోపే పిల్లల్ని తీసుకొని వచ్చి వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించారు ఈ సందర్భంగా వేటపాలెం ఎస్సై జనార్ధన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డుడి ఉత్తర్వులు మేరకు మండలం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ జరుగుతుందనని తెలిపారు.

## జేఎన్టీయూ కాలేజీ అభివృద్దే ధ్యేయంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు కృషి

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 5**

గత ఐదు సంవత్సరాల కాలంలో నరసరావుపేట జేఎన్టీయూ కాలేజీని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై మంగళవారం నాడు నిప్పులు చెరిగిన చదలవాడ అరవింద బాబు. నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కాలేజీ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పరిపాలన చేశారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలు దోచుకుని దాచుకోవడమే తప్ప విద్యార్థుల భవిష్యత్తు గురించి, మౌలిక వసతుల గురించి ఒక్కసారి కూడా ఆలోచించని దోపిడి పాలకుడివి అని విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఏర్పడిన ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే జేఎన్టీయూ కాలేజీ అభివృద్ధి దిశగా మళ్లిందని, గత 45 రోజుల క్రితమే కాలేజీని పూర్తిస్థాయిలో





పరిశీలించి అధికారుల ద్వారా పనులు వేగంగా పూర్తిచేయాలంటూ ఆదేశాలు జారీ చేయబడ్డాయని గుర్తు చేశారు. మిగిలిన నిధులను కూడా తీసుకువచ్చి జేఎన్టీయూని విద్యార్థులకు అగ్రగామిగా తీర్చిదిద్దే బాధ్యతను నేటి ప్రభుత్వమే నిర్వహిస్తోందన్నారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రజల మద్దతుతో గెలిచి నిత్యం జనంలో తిరుగుతూ, అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఉన్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నువ్వు మాజీగానే మిగులతావు. ఎంతగా వేషాలు వేసినా ప్రజలు మోసపోవడనికి సిద్ధంగా లేరు అని హెచ్చరించారు. నేటి యువత, ప్రజలు ఎవరు నిజంగా పనిచేస్తున్నారో బాగా తెలుసుకుంటున్నారు, అని తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేశారు.

## కర్ణాటక హోమ్ మినిస్టర్ శ్రీ డాక్టర్ జి. పరమేశ్వర్ గారికి సాధర స్వాగతం





**తిరుపతి/పెన్ పవర్/ఆగస్ట్ 5**

కర్ణాటక రాష్ట్ర హోమ్ మినిస్టర్ డాక్టర్ శ్రీ జి పరమేశ్వర్ గారు మంగళవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ఆలయం ఎదుట తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు సాధన స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, ఏఐసీసీ బీసీ సెల్ కన్వీనర్ కంభంపాటి మురళీకృష్ణ, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జునలు తదితరులు పాల్గొన్నారు.